

# సిమెంట్ రంగంలో రారాజు

# ఆదాని సిమెంట్

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ, ఈస్ట్ నుండి వెస్ట్ వరకూ ప్రతీ రాష్ట్రంలో, జిల్లాలో, పట్టణంలోనూ ఆదాని వారి అంబుజా, ఏసీసీ సిమెంటు బ్రాండ్లు అమ్మకాల్లో తన ప్రభంజనాన్ని సృష్టిస్తున్నాయని అన్నారు. అంబుజా, ఏసీసీ సిమెంట్ ఈ రెండు కూడా ఆదాని సిమెంట్‌లో భాగమేననీ, ఈ రెండు రకాల సిమెంట్ కంపెనీలను ఆదాని మూడు సంవత్సరాల కిందట ఆదాని టేకోవర్ చేసుకున్నారని ఆర్ఎస్ఎం బాలాజీ రావు అన్నారు. ఏసీసీ సిమెంట్ గత వంద సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగి ఉందనీ, అంబుజా సిమెంట్ 45 సంవత్సరాలుగా దేశీయంగా కస్టమర్లకు అందుబాటులో ఉందన్నారు. ఈ రెండు కూడా ఈస్ట్ నుండి వెస్ట్ వరకూ, కాశ్మీర్ నుండి, కన్యాకుమారి వరకూ ప్రతీ రాష్ట్రంలోనూ, ప్రతీ జిల్లాలోనూ ప్రజలకు ఈ రెండు రకాల సిమెంట్ బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సిమెంటు ఒక్కటే భవన నిర్మాణంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. సిమెంటు మినహా ఇనుము సహా ఇతరత్రా అంత బలాన్ని ఇవ్వదని బాలాజీ రావు అన్నారు. భవన నిర్మాణం కానీ, మరే ఇతర నిర్మాణం కానీ అందులో సిమెంట్ ప్రధానమనీ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నాయని అన్నారు. అన్ని సిమెంట్ల కన్నా అత్యధికంగా ఉత్తమమైన సిమెంట్‌గా ఆదాని సిమెంట్ అంబుజా, ఏసీసీ సిమెంట్ పటిష్టమైనవని అన్నారు. 1986లో గత 45 ఏండ్ల కిందట గుజరాత్ కేంద్రంగా ప్రారంభించా మన్నారు. అన్నింటి కన్నా అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నది అంబుజా సిమెంట్ మాత్రమేనని అన్నారు. తెలంగాణలో అంబుజా సిమెంట్‌కు ప్రధానంగా మూడు ప్లాంట్లు ఉన్నాయని రీజినల్ సేల్స్ మేనేజర్ బాలాజీ రావు అన్నారు. సిమెంట్ రంగంలో అత్యధిక అమ్మకాల్లో ఆదాని సిమెంట్‌గా ఏసీసీ, అంబుజా సిమెంట్ ముందు వరుసలో ఉన్నాయని అన్నారు. ఇండియాలో ఆదాని సిమెంట్‌గా ఉన్న ఏసీసీ, అంబుజా సిమెంట్ 105 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉందన్నారు. గత మూడు సంవత్సరాల్లో 60 మిలియన్ టన్నుల నుండి 105 మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెంచుకున్నామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి 120 మిలియన్ టన్నులకు చేరుతుందన్నారు. ఇండియాలో నెంబర్ 2 సిమెంట్ స్థానంలో ఆదాని సిమెంట్ చేరుకుందన్నారు. అంబుజా సిమెంట్‌లో తాజాగా అంబుజా కవచ్ అనే బ్రాండ్‌ను సరికొత్తగా మార్కెట్‌లోకి విడుదల చేశామన్నారు. ప్రతీ ఇంటికీ, మూలల్లో, బాత్ రూముల్లో నీరు లీకేజీ కావడం సర్వసాధారమైన పరిస్థితుల్లో అంబుజా కవచ్ తో లీకేజీకి ఏమాత్రం స్థానం లేదన్నారు. ప్రస్తుతం కవచ్ రకం సిమెంట్ ప్రభంజనం సృష్టిస్తోందన్నారు. వీటితో పాటు అంబుజా ప్లస్, అంబుజా బీపీసీ, ఏసీసీలో గోల్డ్ ఈ రకాలు చాలా ప్రామాణీకమైనవని బాలాజీ రావు అన్నారు. ఇండియాలో ఆదాని సిమెంట్‌కు 45వేల మంది డీలర్లను కలిగి ఉందన్నారు. రెండు లక్షల మంది రిటైలర్లు కలిగి ఉందన్నారు. వ్యాపార రంగంలో డీలర్లను, రిటైలర్లను ఎంతో ఆనందంగా ఉంచుతామన్నారు. అన్నింటికన్నా ముఖ్యమైనది కస్టమర్ సర్వీస్ విషయంలో అత్యంత విలువ నిస్తామని రీజినల్ సేల్స్ మేనేజర్ బాలాజీ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ రాష్ట్రంలోనూ కంపెనీకి సంబంధించిన సాంకేతిక అధికారులు(టెక్నికల్ ఆఫీసర్‌లు) ఉన్నారని అన్నారు. కస్టమర్‌నుండి ఫోన్ కాల్ వస్తే నేరుగా మా సాంకేతిక సిబ్బంది తక్షణమే స్పందిస్తారని అన్నారు. కస్టమర్ సర్వీస్ లో భాగంగా బిల్డింగ్ ఎలా కట్టాలి, ఎంతలో కట్టాలి, ఏ విధంగా కడితే బాగుంటుంది, అనే సాంకేతిక విషయాలు అన్నీ వివరిస్తారని అన్నారు. కస్టమర్‌ను సంప్రదించి వారితో కలిసి వారికి వివరించి వారికి సరైన సూచన చేస్తారని అన్నారు. కస్టమర్ సర్వీస్‌లో ఏసీసీ, అంబుజా సిమెంట్ రెండూ కూడా ముందు వరుసలో ఉండి అత్యంత విలువలతో కూడిన సేవలు అందిస్తాయని బాలాజీ రావు అన్నారు. ప్రతీ డీలర్ వద్ద సరైన స్టాక్ ఉండేలా చూస్తారని అన్నారు. ప్రతీ నగరంలోనూ, చిన్న చిన్న పట్టణాల్లో సైతం ఆదాని సిమెంట్‌కు గోడౌన్లు ఉన్నాయని అన్నారు. కస్టమర్‌కు సకాలంలో ఎంత కావాలో అంత స్టాక్ అందించేలా మినీ ట్రక్కులు కూడా నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు. కస్టమర్ సంతోషమే ఆదాని సిమెంట్ సంతోషమని అన్నారు.



### ఖమ్మంలో ఆదాని సిమెంట్ డీలర్ల మీట్ గ్రాండ్ సక్సెస్..

మంగళవారం ఖమ్మంలోని శ్రీశ్రీ హెూటల్‌లో జరిగిన ఆదాని గ్రూప్ సిమెంట్ బ్రాండ్లు ఏసీసీ, అంబుజా సిమెంట్ డీలర్ల మీట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డీలర్లు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏసీసీ, అంబుజా సిమెంట్ బ్రాండ్ల గురించి డీలర్లకు పూర్తిగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ శ్రీనిధి, టీఎస్ఓ కేఎస్ రెడ్డి, ఆర్‌డీఎం సీతారాం, సేల్స్ టీమ్ భార్గవ్, వంశీ, రవికిరణ్, మధుకర్, శ్రీనివాస్, డీలర్లు వాసవి విశ్వక్రాంతి సిమెంట్ దోసపాటి శేఖర్, భవాని ఐరన్, శ్రీనివాస ఐరన్, తదితరులు పాల్గొన్నారు.

